www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 4, నవంబర్ 2025 పేజీలు 4



### గణప సముద్రం ముంపు రైతులకు

# పరిహారం చెల్లించాలి

### ప్రజావాణిలో కలెక్టర్‌కు మొరపెట్టుకున్న రైతులు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 3:

వనపర్తి జిల్లాలోని ఖిల్లా గణపురం మండలంలో గల గణపసముద్రం రిజర్వాయర్‌లో భూములు ముంపుకు గురయ్యే రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ప్రత్యేక అదనపు కలెక్టర్ (భూ సేకరణ)లను కలిసి వినతి పత్రం అందజేశారు. గత జూన్, జూలై మాసాల్లో అవార్డు కాపీలపై సంతకాలు చేసి ప్రభుత్వానికి మిగతా 2లో..






### స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని

# ఎంఎల్ఎ క్యాంప్ ఆఫీస్ ముట్టడి

- రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు

మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ ఒరుగంటి సైదులు)-నవంబర్ 3:

మహబూబాద్ డివిజన్లోని సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మిగతా 2లో..

### వనపర్తిని మాదకద్రవ్యాల రహిత జిల్లాగా

# తీర్చిదిద్దాలి

- అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 3:

వనపర్తి జిల్లాను మారకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో జరిగిన జిల్లా స్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా వినియోగంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలు వినియోగించేవారు, సరఫరా మిగతా 2లో..



# వనపర్తిని మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)



చేసేవారు గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు. శిక్షణ పొందిన పోలీస్ శునకాల ద్వారా అనుమానం ఉన్న ప్రదేశాల్లో తనిఖీలు జరపాలని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. మైనర్లకు కల్లు విక్రయించరాదని కల్లులో అల్ప్రా జోలాం వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గణప సముద్రం ముంపు రైతులకు

# పరిహారం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

అందించినప్పటికీ నేటికీ భూ సేకరణకు సంబంధించిన డబ్బులు తమ ఖాతాల్లో పడకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణకు సంబంధించిన కార్యాచరణ పూర్తి చేశామని ఫైనాన్స్ శాఖకు టోకెన్లు పంపించి నట్లు వారికి తెలిపారు. త్వరలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ కానున్నాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి సామ్యా నాయక్, రైతులు నల్లమద్ది రవీందర్ రెడ్డి, నల్లమద్ది నరసింహారెడ్డి, బండారి శేషయ్య, మల్లేష్, చెన్నయ్య, బెస్త గోపాల్, కటికే శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, ఆగారం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ విడుదల చేయాలని

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ,అనంతరం కార్యాలయ ముట్టడి చేసారు.. క్యాంపులోకి వెళ్లే ఎస్.ఎఫ్.ఐ నేతలను పోలిసులు అడ్డుకున్నారు..అనంతరం పత్యేకంగా ఎమ్మెల్యే మురళి నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.. ప్రజా పాలనలో చదువుకో డానికి నిధులు లేక ,విద్యార్థులకు బిక్షాటన చేయాల్సిన దిక్కు వచ్చింది అని మండిపడ్డారు. పెండింగ్లో స్కాలర్షిప్, రియాంబర్స్మెంట్ ఉండడంవల్ల పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు. ప్రైవేట్ కళాశాలలో స్కాలర్షిప్ల విడుదల కాకపోవడం వల్ల విద్యార్థుల దగ్గర నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. విజిలెన్స్ దాడుల పేరుతో ప్రవేట్ కార్పొరేట్ కాలేజీలను ఇబ్బందుల గురిచేస్తున్నారని అన్నారు..ప్రభుత్వం వెంటనే స్పదించకపోతే రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా విద్యార్థులు వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భాష పవన్, గుండ్ల రాకేష్ పట్టణ నాయకులు తాజ్ ,వీరేందర్ ,మహేష్, యాకన్న సాగర్, మహేష్, ప్రవీణ్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ మోసాలపై వేముల మారయ్య ఫైర్

## ఆటో కార్మికుల మద్దతు బీఆర్ఎస్‌కే



హైదరాబాద్, నవంబర్ 3 (నేటి ఫోకస్ న్యూస్ ):
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆటో కార్మికుల మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత వైపు ఉన్నదని తెలంగాణ బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ ఆటో కార్మికులను వాగ్దానాలతో మోసం చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో సంవత్సరానికి 12,000 ఇస్తామని చెప్పి ఒక్క రూపాయీ ఇవ్వలేదు. ఉచిత బస్సు పథకం పేరుతో ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీశారు. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా 161 మంది ఆటో కార్మికులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారు,

దీనికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలి," అని వేముల మార య్య మండిపడ్డారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టు బడి పనిచేసేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే నని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కల్లో అన్ని ఆటో యూనియన్లు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం కోసంకట్టుబడి పనిచేస్తున్నాయని తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల పంపిణీ

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 03
లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో నేత్రాల పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులో బైరు యాదగిరి మృతిచెందగా క్లబ్ సభ్యులు మాట్లాడడంతో కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు.దీంతో కూల్ క్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ నేత్రాలను సేకరించగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య ఎల్.వి ప్రసాద్ కంటి హాస్పిటల్ %ఎబ% పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని, ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అందులకు సూక్తులు ఇవ్వవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పిజెడ్సి ప్రతాపని వెంకటేశ్వర్లు, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో నేత్రాల పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులో బైరు యాదగిరి మృతిచెందగా క్లబ్ సభ్యులు మాట్లాడడంతో కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు.దీంతో

కూల్ క్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ నేత్రాలను సేకరించగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య ఎల్.వి ప్రసాద్ కంటి హాస్పిటల్ %ఎబ% పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని, ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అందులకు సూక్తులు ఇవ్వవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పిజెడ్సి ప్రతాపని వెంకటేశ్వర్లు, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల కళాశాల JEE/NEET ర్యాంకర్లకు మోడల్స్ ప్రదానం



ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 3
సదాశివపేటలోని ఉజ్వాల జూనియర్ కళాశాలలో కొజ్జాల జూనియర్ కళాశాల %జీజుజు/చీజుజు% ర్యాంకర్లకు మోడల్స్ ప్రధాన కార్యక్రమం ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ర్యాంకులు పొందిన విద్యార్థులకు మోడల్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో కూడా కార్పొరేట్ తరహా ఇంటర్ విద్యను అందిస్తున్న ఉజ్వల జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా %చీజుజు% కు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోల వెంకటేశం, వైస్ ప్రిన్సిపల్, అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు అమరేందర్ రెడ్డి, వద్ద నాగనాథ్, లెక్చరర్లు సునీత, నరేష్, లావణ్య, స్వాతి, సమీర్, గంగయ్య, ప్రియాంక, సంగమేశ్వర్ రెడ్డి, నవాబ్, వరలక్ష్మి, నరసింహులు, ప్రవీణ్, రాజు, మమతలు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదం విషాదం

## చింతల నిర్మలారెడ్డి సంతాపం

హైదరాబాద్, నవంబర్ 3(నేటి ఫోకస్ న్యూస్):

చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద జరిగిన భయానక రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని విషాదంలో ముంచేసింది. టిప్పర్ లారీ అతివేగంగా దూసుకువచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. బస్సుల్లో ప్రయాణిస్తున్న 72 మందిలో 20 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "ఈ ఘటన హృదయ విదారకమైనది%ౌ% ప్రాణాలు



కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను," అని చింతల నిర్మలారెడ్డి అన్నారు.



# ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్

### -జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి. రజిని

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారం కొరకు ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజిని, జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి లు తెలిపారు. సోమవారం డిఎస్పి వెంకటేశ్వరరావు తో పాటు వివిధ పోలీసు స్టేషన్ల ఎస్ఐలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో పెండింగులో ఉన్న క్రిమినల్, చెక్ బౌన్స్, మెయింటెనెన్స్, గృహహింస, ప్రమాద బీమా ప్రమాద బీమా క్లెయిమ్స్, సివిల్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసులను విభజించి వాటిలో రాజీకి అనుకూలంగా ఉన్న కేసులను పోలీసు అధికారులు గుర్తించి పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

### -జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, గుంటి వినోద్.
### -ఈనెల 9న నిర్వహించే సభకు చిన్నారెడ్డి, కోదండరాం ల రాక.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ఉమ్మడి మహబూబ్నగర్ లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే ఉద్యోగుల ఆత్మీయ సభను ఈ నెల 9న విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, గుంటి వినోద్ సాగర్ లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సభను విజయవంతం చేసేందుకు అవగాహన కల్పించారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ఉద్యోగుల ఆత్మీయ సభకు ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం లు ముఖ్య అతిథులుగా రానున్నారని వారు తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహించే ఔట్సోర్సింగ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## పోలీస్ వాహన పార్కింగ్ నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పోలీసు వాహనాలు నిలిపేందుకు చేపట్టిన పార్కింగ్ పనులు నాణ్యవంతంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించే పార్కింగ్ షెడ్ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాధనంతో పోలీసు శాఖ ఉపయోగించుకునే ప్రభుత్వ వాహనాలు ఎండకు వానకు పాడు కాకుండా భద్రతా ప్రమాణాలతో సురక్షితంగా ఉండేలా నూతన షెడ్ నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వేములపల్లి నవంబర్3(ఫోకస్ న్యూస్)**



రైతులు తాము పండించిన పంటను ఐకెపి సెంటర్ కు ధాన్యాన్ని తరలించి మద్దతు 2380 ధరను పొందాలని డిటిఎస్ సైదులు అన్నా రు. మండల పరిధిలో ఆమనగల్,లక్ష్మీదేవి గూడెం గ్రామాలలో ఐకెపి సెంటర్ ను సోమవారం ఎంపి ఓ కిషోర్ నాయక్,ఏపీఎం జానకి లు. ఐకెపి సెంటర్లును ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,నేరుగా ధాన్యాన్ని ఐకెపి సెంటర్లకు, తీసుకొని వచ్చి ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ నితిన్,సంఘ బంధం అధ్యక్షులు నాగమణి,లక్ష్మీ, బంటు జ్యోతి,ముత్యాల సరిత,మాజీ సర్పంచ్ కృష్ణవేణిసుమన్,రైతులు పాల్గొన్నారు.

# కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శివలింగానికి సహస్త్ర బిల్వపత్ర పూజను నిర్వహించిన భక్తులు

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 3**



సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం నందు కార్తీక మాస సోమవారాన్ని సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న బాబు మరియు డైరెక్టర్లు మరియు భక్తుల సమక్షంలో ఆ శివయ్యకు పీతిపాత్రమైన సహస్ర బిల్వపత్ర అర్చన మరియు రకరకాల పుష్పలతో ప్రతేక అభిషేకము మరియు అర్చనలు నిర్వహించారు. తదుపరి గజస్థంభానికి పై భాగంలో ఆకాశ దీప కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భక్తులందరి సమక్షంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు వీరేషం స్వామి, కాశీ నాథం పంతులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు మాలె అనిత, మాణిక్యం, రామ కృష్ణ, భక్తులు బాలామణి, తాలెల్మ రాణి, నాగమణి,జయమ్మ, స్వరూప, సరోజ, శారద, మరియు శివ స్వాములు పాల్గొన్నారు. అదేవిధంగా 05-11-2025 బుధవారం రోజున నిర్వహించే కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపారాధన కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయానికి విచ్చేసి పరమశివునికి ఇష్టమైన జ్వాలా తోరణ కారక్రమంలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకన్న బాబు (లడ్డు) పిలుపుఇచ్చారు.

# తుఫాన్ నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్ సత్య శారద: రైతులకు భరోసా

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి:మచ్చ శ్రావణ్ రాయపర్తి నవంబర్ 03**



రాయపర్తి మండలంలో పర్యటనబీ నష్టపోయిన పంట వివరాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఇటీవల సంభవించిన 'మొంథా' తుఫాన్ (లేదా ఆ తుఫాన్ కారణంగా వరంగల్ జిల్లాలో భారీగా నష్టం వాటిల్లిన పంట పొలాలను, ముఖ్యంగా రాయపర్తి మండలంలోని గ్రామాలలో పంట నష్టాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు కలెక్టర్ రాయపర్తి మండలంలోని కొండూరు తో పాటు వివిధ గ్రామాల్లో పర్యటించారు తుఫాన్ ధాటికి పూర్తిగా దెబ్బతిన్న వరి, పత్తి, మిరప, తదితర పంట పొలాలను పరిశీలించారు. బురదలో కూరుకుపోయిన వరిపంటను, నేలకొరిగిన పత్తి మొక్కలను చూసి రైతులతో మాట్లాడారు. పంట నష్టంపై రైతులు తమ సాధకబాధకాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎకరాకు ఎంత నష్టం జరిగింది, ఎంత పెట్టుబడి పోయింది వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ వెంట ఉన్న వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులను ఆమె ఈ సందర్భంగా ఆదేశించారు. పంట నష్టాన్ని పారదర్శకంగా, త్వరగా అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటించిన పరిహారం ఎకరాకు 10,000) త్వరలోనే రైతులకు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏ ఒక్క అర్హులైన రైతు కూడా నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కలెక్టర్ పర్యటనలో ఆర్ డి ఓ రా%శీ%రెడ్డి మండల తహసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మండల మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజరాణి కొండూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గీరగాని రాజు మరియు స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

